క్లుప్తంగా

ప్రసన్న వేంకటేశ్వరుడికి బంగారు నెక్లెస్

రాయదుర్గం: పట్టణంలోని కోట ప్రసన్న వెంకటేశ్వరస్వామికి గుమ్మఘట్టకు చెందిన రామమోహన్, రాధిక దంపతులు గురువారం నాలుగు తులాల బంగారు నెక్లెస్‌ను బహూకరించారు. ఈ ఆభరణాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు గౌని పాలాక్షిరెడ్డి, కమిటీ సభ్యుడు లడ్డు సత్యనారాయణ, ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు స్వీకరించి మూలవిరాట్‌కు అలంకరించారు.

బెస్త కుల సంక్షేమానికి కృషి


పంచాయతీ తీర్మాన పత్రాన్ని అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: బెస్త కులస్తుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం స్థానిక యాదవ కల్యాణ మండపంలో నియోజకవర్గ బెస్త సేవా సంఘం ఆత్మీయ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేతోపాటు పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నర్సింగయ్య, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్, బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ, సర్పంచ్ లలితమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, పార్టీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బసవరాజు హాజరయ్యారు. ఈసందర్భంగా మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో బెస్త కులస్తుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.80 లక్షలు విలువ చేసే 15 సెంట్ల స్థలం తీర్మాన పత్రాన్ని బెస్త కులస్తుల కమిటీ సభ్యులకు అందించారు. బెస్త సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తిప్పయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకార భరోసా కింద మొత్తంగా 1,19,875 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున జమ చేస్తోందన్నారు. కార్యక్రమంలో బెస్త సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన ఉద్యోగులకు ప్రశంస


డ్రైవర్ శేఖర్‌కు బహుమతి అందజేస్తున్న డీఎం

కళ్యాణదుర్గం: స్థానిక ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగులను డీఎం రామచంద్ర ప్రశంసించారు. స్థానిక డిపో ఆవరణలో గురువారం ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యధిక కేఎంపీఎల్ సాధించిన డ్రైవర్ శేఖర్, అత్యధిక ఈపీకే సాధించిన కండక్టర్లు శంకుతలమ్మ, శ్రీనివాసులు, లింగప్పకు ప్రోత్సాహక నగదు అందజేసి, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ మాధవి, ట్రాఫిక్ ఇన్‌చార్జ్ మాదన్న, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, గ్యారేజ్, ట్రాఫిక్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లకు పవన్ క్షమాపణ చెప్పాలి


పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వలంటీర్లు

బ్రహ్మసముద్రం: తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్యాకేజీ స్టార్ పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని వలంటీర్లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మకు చెప్పులు వేలాడదీసి శవయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

క్షేత్రస్థాయిలో తనిఖీ

కూడేరు: 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి 31 వరకూ మండల వ్యాప్తంగా ఉపాధి పథకం ద్వారా రూ.4 కోట్లతో, పంచాయతీ రాజ్ శాఖ తరపున రూ.2.5 కోట్లతో చేపట్టిన పనులపై గురువారం క్షేత్రస్థాయిలో సోషల్ ఆడిట్ అధికారులు తనిఖీ చేపట్టారు. రాష్ట్ర రీసోర్స్ పర్సన్స్ వెంకటేశ్వర్ నాయక్ , లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక బీబీఏలో ప్రతిభ


కర్ణాటక గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న హరిత

రాయదుర్గంటౌన్: పట్టణానికి చెందిన పూజారి శ్రీనివాసులు కుమార్తె హరిత కర్ణాటక బీబీఏలో (బ్యాచిలర్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేటివ్) స్టేట్ మొదటి ర్యాంకు సాధించి శభాష్ అనిపించుకుంది. కర్ణాటక రాష్ట్రం బళ్లారిలోని బిజినెస్ కళాశాలలో చదువుతున్న హరిత ఈ ఘనత సాధించింది. గురువారం బళ్లారిలో జరిగిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.

స్వచ్ఛంద సేవకులపై నిందలా?


రాయదుర్గం రూరల్: హమాలీ సంఘానికి స్థలం కేటాయింపు పొజిషన్ సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


వజ్రకరూరు: కొనకొండ్లలో సర్టిఫికెట్లు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆగ్రహం
- 'జగనన్న సురక్ష'కు స్పందన

రాయదుర్గం రూరల్: ప్రభుత్వం , ప్రజలకు వారధిగా స్వచ్ఛం సేవ చేస్తున్న వలంటీర్లపై పవన్ కళ్యాణ్ లాంటి నీచులు నిందలు వేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో సర్పంచ్ దురుగమ్మ అధ్యక్షతన గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామసభకు రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డితో కలిసి విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘం కార్యాలయం నిర్మించుకోవడం కోసం స్థలం అడిగిన హమాలీలకు స్థలం కేటాయిస్తూ పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వడంతో హమాలీలు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే జగనన్న సురక్ష ద్వారా 81 మందికి సర్టిఫికెట్లను ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా మేనిఫెస్టోలోని 98 శాతం హామీలు నెరవేర్చారన్నారు. మహిళలను ఆట వస్తువుగా భావించి నాలుగు పెళ్లిళ్లు చేసుకున్న ఓ దుర్మార్గుడు వలంటీర్లపై నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబు నియమించిన జన్మభూమి కమిటీ దొంగలు, దుర్మార్గులు , కిరాతకులు చేసిన అరాచకాలు అందరికీ తెలిసినా, ఆ నీచుడికి తెలియక పోవడం సిగ్గుచేటన్నారు నిరంతరం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతూ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, బోర్ వెల్ నాగిరెడ్డి, శివారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దిలావర్ బాషా, ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి, మద్దానేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బసవరాజు, మహానంది, చంద్రశేఖర్ (అప్పాజి), ఉలుగప్ప, గోవిందప్ప, ఎంపీటీసీ లక్ష్మి, తహసీల్దార్ మారుతి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వడ్రహొన్నూరులో సర్పంచ్ అశోక్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 142 సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ కొండయ్య తెలిపారు.

ప్రజా సేవకుడు సీఎం జగన్

గుమ్మఘట్ట: ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసేవకుడిగా చిరస్థాయిగా మిగిలిపోవడం ఖాయమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రా రెడ్డి అన్నారు. మండలంలోని సిరిగెదొడ్డి గ్రామంలో కె.పి.దొడ్డి సర్పంచ్ రమేష్ అధ్యక్షతన గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పచ్చపత్రికలు విష ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న వలంటీర్లపై అనుచిత వాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై నిప్పులు కక్కారు. మానసికవ్యాధితో బాధపడుతున్న పవన్‌కు మంచి వైద్యునితో పరీక్షలు చేయించాలని సూచించారు. అనంతరం 512 మందికి సర్టిఫికెట్ల అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ పీఎస్ మహేష్, వైస్ ఎంపీపీ జయమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, వైకేపీ ఏపీఎం కళానాయక్, హౌసింగ్ ఏఈ, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, చివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం

వజ్రకరూరు: ప్రభుత్వ పాదర్శకతకు నిదర్శనం జగనన్న సురక్ష కార్యక్రమం అని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొనకొండ్ల గ్రామ సచివాలయ ఆవరణలో సర్పంచు ఇందిరమ్మ అ ధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్రానికి మళ్లీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సీఎం అవుతారని, ఇదే విషయాన్ని ఇటీవల టైమ్స్ నౌ సర్వే స్పష్టం చేసిందన్నారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజా ధనాన్ని లూటీ చేశారన్నారు. అనంతరం 501 మందికి సర్టిఫికెట్లను అందజేశారు కార్యక్రమంలో ఎంపీపీ రమావత్‌దేవి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, ముద్దయ్య, మాజీ ఎంపీపీ రామచంద్ర, నాయకులు లాలెప్ప, చుక్కారాజు, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీఓ విజయలలిత, ఈఓఆర్డీ సదాశివ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో ప్రజలకు మేలు

కళ్యాణదుర్గం/బ్రహ్మసముద్రం/కంబదూరు/శెట్టూరు/కూడేరు/బొమ్మనహాళ్: జగనన్న సురక్షా పథకంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎంపీడీఓ సాలమాన్ అన్నారు. కళ్యాణదుర్గం మండలంధిలోని నారాయణపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జేసీఎస్ ఇన్‌చార్జ్ ఆంజినేయులు, సీనియర్ నాయకుడు తలారి వెంకటేశులు, ఎంపీటీసీ సతీష్ పాల్గొన్నారు. అలాగే బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని సచివాలయంలో నిర్వహించిన 'జగనన్న సురక్ష'లో జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ చంద్రశేఖర్‌రె, సర్పంచ్ జి.పూజ , ఎంపీడీఓ దాసానాయక్, తహసీల్దార్ బాలకిషన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీటీసీ నాగలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు. కంబదూరు మండలంలోని రాళ్లఅనంతపురం, కర్తనపర్తి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బీమేష్, సర్పంచులు అమర్, శివ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. శెట్టూరు మండలంలోని చింతర్లపల్లిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ తిమ్మరాజు, పార్టీ మండల మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర రెడ్డి, ఈఓఆర్డీ రఘురామరావ్, సర్పంచ్ గౌరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబు, బాబురావ్, గౌరయ్య, గోవిందు, అంజి, మాలింగ తదితరులు పాల్గొన్నారు. అలాగే కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు సచివాయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేసు, ఎంపీటీసీ సభ్యుడు రమేష్,వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, దేవ, మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ చౌదరి, ఎంపీడీఓ ఎంకే బాషా, తహసీల్దార్ శేషారెడ్డి 157 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు.

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షకీలాబేగం, సర్పంచ్ కవిత, పార్టీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, మాజీ సర్పంచ్ కోటేశ్వర రెడ్డి, ఈఓపీఆర్డీ విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అలజడి

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అలజడి మొదలైంది. రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ రామ్మోహన్‌పై సస్పెన్షన్ వేటు పడింది. బెళుగుప్ప మండలం నరసాపురం గ్రామ పొలాన్ని కొనుగోలు దారులకు తెలియకుండా రద్దు చేయడంపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. దీంతో బుధవారం రాత్రి రామ్మోహన్‌ను సస్పెన్షన్ చేస్తున్నట్లు అధికారులు ఉత్తర్వులు విడుదల చేశారు. అయితే ఈ విషయం గురువారం వెలుగులోకి రావడంతో రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగుల్లో గుబులు మొదలైంది. ఉదయం నుంచి కార్యాలయంలో ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరగలేదు. కార్యాలయంలో ఎవ్వరిని కదిపినా ఎక్కడ తమపై వస్తుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించారు. ఇక కొందరైతే విషయం రాత్రికి రాత్రే తెలుసుకుని విధులకు రాకుండా సెలవుపై వెళ్లడం గమనార్హం. ఏది ఏమైనా తిలా పాపం...తలా పిడికెడు అన్నట్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇంకా ఎవరెవరిపై వేటు పడుతుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కాగా సబ్ రిజిస్ట్రార్‌పై టీడీపీ హయాంలో పెండింగ్‌లో ఉన్న భూములు, లే అవుట్లను సైతం రిజిస్ట్రేషన్ చేయించి భారీగా ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సంక్షిప్త సమాచారం

నేడు మంత్రి సమీక్ష

కళ్యాణదుర్గం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు పట్టణంలోని 7,8,9,10 వార్డుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, డీలర్లు, ఆర్పీలు హాజరు కావాలన్నారు.

అపర భగీరథుడు లక్కా చిన్నపరెడ్డి

కణేకల్లు: తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువను కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల మీదుగా తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చిన గొప్పవ్యక్తి, అపర భగీరథుడు మాజీ ఎమ్మెల్యే లక్కా చిన్నపరెడ్డి అని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. కణేకల్లు వాసి, మాజీ ఎమ్మెల్యే లక్కా చిన్నపరెడ్డి జయంతి వేడుకలను రైతులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి రైతులతో కలిసి విప్ కాపు క్షీరాభిషేకం చేసి పూలమాలలేసి నివాళులర్పించారు. నిర్వాహకుడు, పీఏసీఎస్ మాజీ సీఈఓ క్రిష్టారెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, వై.చంద్రమోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, మాజీ వైస్ ఛైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, నాయకులు డాక్టర్ సోమన్న, ఆర్కే బద్రీ, హనుమంతరావు, క్రిష్టారెడ్డి, లోకేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

బెతస్థ స్కూల్‌కు షోకాజ్ నోటీసు

ఉరవకొండ: మండలంలోని ఆమిద్యాలలో ఉన్న బెతస్థ ఇంగ్లిష్ మీడియం స్కూల్ యాజమాన్యానికి గురువారం గుత్తి డిప్యూటీ డీఈఓ శంకర్‌ప్రసాద్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. విద్యార్థి సంఘాల ఫిర్యాదు మేరకు పాఠశాలలో యూనిఫాం విక్రయాలు వాస్తవమని నిర్ధారణ కావడంతో నోటీసులిచ్చారు. అనంతరం ఆయన ఆమిద్యాల, మోపిడి ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు.

పరామర్శ

బెళుగుప్ప: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సమితి అధ్యక్షుడు రామేశ్వరరెడ్డి సోదరుడు పాటిల్ నారాయణరెడ్డి(87)బుధవారం మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను గురువారం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పరామర్శించారు. అనంతరం గ్రామంలోనే ఈ నెల 2న లేకిరెడ్డి చిన్న తిప్పారెడ్డి(48) అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమణ, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్, మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షులు పాటిల్ నాగిరెడ్డి, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, మాజీ సర్పంచ్ రామేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

కళ్యాణదుర్గం: వేర్వేరు చోట్ల రెండు ద్విచక్రవాహనాలు అదుపు తప్పి ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాలు మేరకు.. కంబదూరు మండలం అండేపల్లికి చెందిన యల్లప్ప పొలం నుంచి ఇంటికి వస్తుండగా కుక్క అడ్డువచ్చి కిందపడ్డాడు. గాయపడిన అతడిని కుటుంబ సభ్యులు కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. అలాగే శెట్టూరు మండలం అనుంపల్లికి చెందిన బాబురెడ్డి తన సోదరి విజయలక్ష్మినికి బైకులో తిప్పనపల్లిలోని సచివాలయానికి బయలుదేరాడు. తిప్పనపల్లి సమీపంలోకి వెళ్లగానే ఆమె చీర కొంగు బైకు చక్రంలోకి ఇరుక్కుపోయి కిందపడిపోయింది. దీంతో ఆమె తలకు గాయాలు కాగా, కాలు విరిగింది. వెంటనే ఆమెను కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

ఘర్షణలో ఇద్దరికి గాయాలు

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో వివాదం చోటు చేసుకోవడంతో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. పట్టణానికి చెందిన దేవేంద్ర తన స్థలంలోకి రేకుల షెడ్డు వచ్చిందని ఆంజనేయులు అనే వ్యక్తితో వాగ్వాదానికి దిగాడు. మాటామాట పెరిగి ఆంజనేయులుతో పాటు మరో ఆరుగురు దేవేంద్రతో పాటు భార్య కళావతి, కొడుకు భాస్కర్‌పై దాడికి దిగారు. క్షతగాత్రులను ఉరవకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వలంటీర్ రుణం తీర్చుకోలేనిది


కుమారుడితో నాయకుల అనిత, 32వ వార్డు, వాల్మీకి నగర్, రాయదుర్గం

నా భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అత్తామామ తో కలసి వ్యవసాయ కూలి పనులు చేసి బతుకీడుస్తున్నాను. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా ఎనిమిదేళ్ల కుమారుడు వన్నూరుస్వామికి 90 శాతం వికలత్వం ఉంది. రేషన్‌కార్డు లేకపోవడంతో సంక్షేమ పథకాలు దక్కలేదు. ఇలాంటి పరిస్థితుల్లో రెండేళ్ల క్రితం మా వార్డు వలంటీర్ షేక్ మొహమ్మద్ ఇస్మాయిల్ అన్ని తానై రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేయించాడు. అలాగే నా కుమారుడికి సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసి ఆదుకున్నాడు. ఇవాళ నాకు రేషన్‌కార్డు మంజూరు చేయించడంతోపాటు నా తోపాటు నా కుమారుడికి పింఛన్ అందుతుందంటే వలంటీర్ కృషితోనే. నేను ఎక్కడ తిరగకుండా ఎలాంటి ఇబ్బందులు పడకుండా బిడ్డలా సంక్షేమ పథకాలు అందించాడు. మా వలంటీరు రుణం ఎన్నటికి తీర్చుకోలేనిది. వలంటీరు వ్యవస్థ ప్రవేశపెట్టిన సీఎం జగనన్నకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

– రాయదుర్గంటౌన్

వలంటీర్లకు వందనం

కష్ట కాలంలోనూ సేవలు


కరోనా సమయంలో మాస్కులు అందిస్తున్న వలంటీరు హేమంత్(ఫైల్)

విడపనకల్లు సచివాలయం–2 పరిధిలో వలంటీర్ హేమంత్ ప్రాణాలను లెక్క చేయకుండా కరోనా సమయంలో కూడా ఆరోగ్య సిబ్బందితో కలసి సేవలు చేశాడు. సేవా కార్యక్రమాలను ప్రతి కుటుంబానికీ అందజేసి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలపడ్డాడు. భయంకరమైన కరోనా సమయంలో ఆరోగ్య సలహాలివ్వడంతో పాటు మాస్కులు పంపిణీ చేసి ప్రజల మన్ననలు పొందాడు.

– విడపనకల్లు

ఆలయాల అభివృద్ధికి నిధుల మంజూరు


వేంకటరమణుడి ఆలయంలో నిధుల వ్యయంపై చర్చిస్తున్న విప్ కాపు దంపతులు

రాయదుర్గం: నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి విశేష కృషి చేస్తున్నారు. ఇప్పటికే సొంత ఖర్చులతో ఎన్నో ఆలయ నిర్మాణాలు, గోపురాల కలశ స్థాపనలు, రథాలు నిలిపే షెడ్ల నిర్మాణాలు, ఆలయాలకు రంగుల ఏర్పాటు, ఇతర మౌలిక సౌకర్యాల కోసం రూ.లక్షల్లో విరాళాలు అందిస్తూ మానవత్వం చాటుకున్న విప్ కాపు .. తాజాగా ప్రభుత్వ నిధులు రాబట్టడంలోనూ సఫలమయ్యారు. ఈ కారణంగా ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ విప్ కాపు, సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలోని కోట ప్రసన్న వేంకటరమణుడి ఆలయ అభివృద్ధికి విప్ కాపు దంపతులు కంకణబద్ధులై నిలిచారు. విజయనగర సామ్రాజ్య రాజుల కాలంలో నిర్మితమైన అతి పురాతన దేవాలయ ప్రహరిగోడ శిథిల దశకు చేరి భయట ప్రాంతంలో పలుచోట్ల కూలిపోయింది. గతంలో మంత్రిగా ప్రాతినిథ్యం వహించిన కాలవ శ్రీనివాసులు ఆలయ అభివృద్ధిని గాలికొదిలేశారు. భక్తుల మనోబావాలు, స్వామి విశిష్టతను గ్రహించిన విప్ దంపతులు టీడీడీ చైర్మెన్ వైవీ సుబ్బారెడ్డి దృష్టికి సమస్యను పలుమార్లు తీసుకెళ్లారు. నిధులు రాబట్టేలా కృషి చేశారు. ఇప్పటికే టీటీడీ నిధుల ద్వారా రూ.11 లక్షలతో ఆలయం చుట్టూ మాడవీధుల నిర్మాణం చేపట్టాగా, తాజాగా రూ.2.65 కోట్ల నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. వీటికి తోడుగా దేవదాయశాఖ నుంచి మరో రూ.1.50 కోట్లు మంజూరు కావడంతో మొత్తం రూ.4.15 కోట్లతో ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధిపై గురువారం కమిటీ సభ్యులతో విప్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో విప్ వెంట సతీమణి జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్‌పర్సన్ కాపు భారతి, ఆలయ కమిటీ చైర్మన్ గౌని పాలాక్షిరెడ్డి, ఈఓ నరసింహారెడ్డి, కమిటీ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

రూ.1.50 కోట్ల గ్రామీణ ఆలయాలు అభివృద్ధి

బొమ్మనహాళ్ మండలం శ్రీధరఘట్టలో గౌరమ్మ, మారెమ్మ దేవాలయాల అభివృద్ధికి రూ.20 లక్షలు, గుమ్మఘట్ట మండలం ఆర్. కొత్తపల్లిలో కొల్లాపురమ్మ, శివాలయాల్లో మౌలిక సౌకర్యాల కోసం రూ.40 లక్షలు, కణేకల్లు మండల కళేకుర్తిలో మారెమ్మ దేవాలయంలో మరమ్మతులు, మౌలిక సౌకర్యాల కోసం రూ.90 లక్షల నిధులు మంజూరయ్యేలా విప్ కాపు చొరవ తీసుకున్నారు. ఈ నిధులన్నీ దేవదాయశాఖ నుండి మంజూరు కావడంతో గ్రామస్తులు 20 శాతం కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సి ఉంది. ఆర్ కొత్తపల్లిలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు గౌని సత్యనాయారణరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు సమావేశమై అభివృద్ధి విషయంపై తీర్మానం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వ


కణేకల్లు: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి


విడపనకల్లు: మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న విశ్వేశ్వరరెడ్డి

కణేకల్లు/రాయదుర్గం రూరల్: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలందించడమే సీఎం వైఎస్ జగన్‌హన్‌రెడ్డి ధ్యేయమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోమారు జగన్‌ను సీఎంగా చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కణేకల్లు మండలంలోని తుంబిగనూరు గ్రామంలో గురువారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు ఫణీంద్రగౌడ్, ఎంపీటీసీ జయరాం, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆనంద్‌గౌడ్, గోవర్ధన్‌తో కలిసి విప్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు, ఆయన మాట్లాడుతూ ప్రజల ఇంటిముంగిటకే సేవలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని, ప్రతి ఒక్కరూ సీఎం జగనన్నకు తోడుగా ఉండాలన్నారు. ప్రజలకు మంచి చేస్తుంటే చంద్రబాబు, అతని అనుచరులు తట్టుకోలేకపోతున్నారు. ప్రతిదానికీ విమర్శించడమే పనిగా పెట్టుకొన్నారని కాపు మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, సర్పంచు సొల్లాపురం భాస్కర్‌రెడ్డి, అంబాపురం భాస్కర్‌రెడ్డి, తిప్పారెడ్డి, బిదరకుంతం వైస్ సర్పంచు హనుమంతప్ప, మండల జేసీఏ కన్వీనర్ హనుమంతరావు, గోవర్ధన్‌రెడ్డి, బసవరాజు, నాగేపల్లి ప్రకాష్, కెనిగుంట రామిరెడ్డి, గంగలాపురం ముత్తు, హంపన్నగౌడ్, మల్రేగౌడ్, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయవ్యభిచారుల మాటలు నమ్మి మోసపోవద్దు

అధికారం వచ్చిన తరువాత మాటమార్చే రాజకీయ వ్యభిచారులైన చంద్రబాబు, కాలవ శ్రీనివాసుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రజలను కోరారు. రాయదుర్గం మండలంలోని చదం గ్రామంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్ పర్సన్ కాపు భారతి, సర్పంచ్ వెంకటేశులతో కలిసి గురువారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాసేవ చేస్తున్న వలంటీర్లపై పవన్ కళ్యాణ్ , చంద్రబాబు అవాకులు, వాకులు పేలుతున్నారని దుయ్యబట్టారు. అలాంటి దుష్టుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన ప్రజలకు విన్నవించారు. పార్టీ నాయకులు బోర్‌వెల్ నాగిరెడ్డి, గురునాథ్‌రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, విజయ్ రెడ్డి, హనుమంతరెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, నీలకంఠారెడ్డి, గుడిశల హనుమంతరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పాలాక్షిరెడ్డి, రామకృష్ణారెడ్డి, శివారెడ్డి, మెచ్చిరి చంద్రశేఖర్ రెడ్డి, బండి శ్రీకాంత్ , చదం గొల్లలదొడ్డి తిప్పేస్వామి, తహసీల్దార్ మారుతి, ఎంపీడీఓ కొండయ్య, విద్యుత్ శాఖ ఏఈ బాలచంద్ర, పంచాయితీ కార్యదర్శి బసవరాజు పాల్గొన్నారు.

వేల్పుమడుగులో..

విడపనకల్లు: మండలంలోని వేల్పుమడుగు ఎస్సీ కాలనీలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డికి మహిళలు హారతులు పట్టి పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలన్నీ అందుతున్నాయని, జగన్‌మోహన్‌రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మహిళలు ఆకాంక్షించారు. ఎస్సీ కాలనీవాసులు వినతి మేరకు వీధిలైట్లు,సీసీ రోడ్లు సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే కెనరా బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడి 'అమ్మ ఒడి' డబ్బులు ఇప్పించేలా చర్యలు తీసుకుంటాని మహిళలకు హామీ ఇచ్చారు. ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, జెడ్పీటీసీ హనుమంతు, ఎంపీపీ కరణం పుష్పావతి, వైఎస్సార్ సీపీ నాయకులు కరణం భీంరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న, మాజీ సర్పంచు రామచంద్రారెడ్డి, శ్రీరాములు,పెద్దన్న, రామాంజనేయులు, శేఖర్, ఎంపీటీసీ ఓబులేసు, సర్పంచులు రామాంజినరెడ్డి, ఉమాశంకర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

వజ్రకరూరు: మండల కేంద్రంలోని జనార్ధన వేంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ ఈఓ అంగదాలక్రిష్ణయ్య గురువారం తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 30లోపు నేరుగా లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా దరఖాస్తులను అనంతపురం (డోర్ నంబర్ 1-4-609, ఆర్ఆర్ మాన్‌సిన్, హెచ్ఎల్‌సీ కాలని)లోని కార్యాలయానికి పంపాలని కోరారు. అలాగే మండలంలోని చాబాల చెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారం దేవదాయశాఖ, గ్రామస్తుల ఆధ్వర్యంలో హుండీలోని కానుకల లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈఓ తెలిపారు.

ఇంటికి చేరుకున్న హజ్ యాత్రికులు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం నుంచి గత నెలలో పవిత్ర హజ్‌యాత్ర (మక్కా, మదీనా)లకు ప్రైవేటు ఏజెన్సీ ద్వారా వెళ్లిన ముగ్గురు యాత్రికులు బుధవారం రాత్రి స్వగృహాలకు చేరుకున్నారు. కిరాణా ఇస్మాయిల్, సునార్ ఇబ్రహీం, రెడీమేడ్ ముస్తఫా 21 రోజుల పాటు యాత్రను క్షేమంగా ముగించారు. రాయదుర్గానికి చేరుకున్న వీరిని బంధువులు, సన్నిహితులు సత్కరించారు. కాగా హజ్‌కమిటీ ద్వారా వెళ్లిన మరో ఐదుగురు యాత్రికులు 40 రోజులపాటు యాత్ర ముగించుకుని త్వరలో రానున్నారు. కార్యక్రమంలో జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షుడు ఘని, మక్కా మసీదు యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రఫీక్, ఇనాయత్, డ్రైవర్ ఇస్మాయిల్, యూనస్ పాల్గొన్నారు.